అభ్యర్థి గెలిచారు... పార్టీ ఓడింది !

స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నర్తు రామారావు విజయం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థి నర్తు రామారావు విజయం సాధించారు. ఎన్నికల నోటిఫికేషన్ నాడే ఎమ్మెల్సీ రామారావు విజయం సాధిస్తారని అందరికీ తెలిసిందే. ఏకగ్రీవం అవ్వాల్సిన దానిని జిల్లా వైసీపీ నాయకులు ఎన్నికల వరకూ తెచ్చుకున్నారు అనటంలో సందేహం లేదు. వైసీపీ అభ్యర్థిగా రామారావు విజయం సాధించినా పార్టీ మాత్రం వెనుక పడింది అనటంలో సందేహం లేదు. ప్రతిపక్ష టీడీపీ సహకారం లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆనెపు రామకృష్ణ కులం కోసం ముందుండి పోరాడారని చెప్పాలి. కాపులకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంలో తూర్పు కాపులు ఆనెపును బలపరచి ఎన్నికల్లో నిలబెట్టారు. అధికార పార్టీని ఎదిరించి పోటీచేస్తున్న ఆనెపును సహకారం చెయ్యాల్సిన టీడీపీ నాయకులు చెయ్యలేదు అనే చెప్పాలి. దానికి నిదర్శనం టెక్కలి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యేలతో పాటు శ్రీకాకుళం ఎంపీలు ఓటు హక్కు ఉన్నప్పటికీ ఓటును వినియోగించకపోవటం. జిల్లాలో మొత్తం ఓట్లు 779 ఉండగా అందులో అన్ని కలుపుకుని 86 ఓట్లు టీడీపీవి, మిగిలినవి వైసీపీవి. 752 ఓట్లు పోలవగా నర్తు రామారావుకు 632 ఓట్లు రాగా, ఆనెపు రామకృష్ణకు 108 వచ్చాయి. 12 ఓట్లు చెల్లలేదు. టీడీపీ పోటీ చెయ్యలేదు కనుక రాష్ట్రంలో అధికారంలో వైసీపీ ఉన్నప్పుడు అన్ని ఓట్లు వైసీపీకి పడాలి. కానీ జిల్లాలో టిడిపికి ఉన్న ఓట్ల కన్నా ఆనెపు రామకృష్ణకు ఎక్కువ ఓట్లు రావటం మాత్రం వైసీపీ మీద ఉన్న వ్యతిరేకత ఒక కారణం అని కూడా జిల్లాలో వినిపిస్తున్న మాట. జిల్లాలోని టీడీపీ నాయకులు కొందరు ఆనెపు రామకృష్ణకు సహకారం అందించలేదు కానీ ఆయనకు వైసీపీ నుంచి కూడా ఓట్లు రావటం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నర్తు రామారావు విజయం సాధించినా వైసీపీ ఓడినట్లే అని, ఆనెపు రామకృష్ణ అధికార పార్టీ నాయకుల పైరవీలకు లొంగకుండా నిలబడటం కూడా మంచి నిర్ణయమే అని జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. ఆనెపు రామకృష్ణకు పూర్తి స్థాయిలో టీడీపీ నాయకులు సహకారం అందిస్తే మరిన్ని ఓట్లు వచ్చేవని అంటున్నారు. వైసీపీ భారీ మెజార్టీతో విజయం సాధించిందని నాయకులు అనటం హాస్యాస్పదంగా ఉందని, అధికార పార్టీకి ఉన్న ఓట్లే పడనప్పుడు అభ్యర్థి గెలిచినా పార్టీ ఓడినట్లే అని జిల్లా వాసులు అంటున్నారు. నర్తు రామారావు కనుక ఆయన సౌమ్యుడుగా పేరుంది కనుక ఇన్ని వచ్చాయని, కాకుంటే అధికార పార్టీ ఓట్లు మరికొన్ని పోయేవని కూడా అనుకుంటున్నారు.

ఉపాధిహామీ మహిళ మేట్లుకు వేతనాలు ఇవ్వాలి

డ్వామా పీడీ చిట్టిరాజుకి కోరిన మేట్లు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మహత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో మేట్లుగా నియమించి, గౌరవ వేతనాలు చెల్లిస్తామని ఎంపికచేసిన మమ్మల్ని ఇప్పటివరకు ఆ ఊసేలేదని మహిళ మేట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవి చిట్టిరాజు వద్ద అవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని ఎత్తురాళ్లపాడు చెరువు పనులు, మునగ తోటల పెంపకాన్ని, అలాగే హరిశ్చంద్రపురం పంచాయతీ పరిధిలో వింజాంపాడు గ్రామానికి చెందిన అమృత్ సరోవర్ చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీకి మహిళ మేట్లు కలిసి సంవత్సరం పైగా మేట్లుగా విధులు నిర్వర్తిస్తున్నామని, మాకు కూడా ఎంతో కొంత వేతనాలు ఇవ్వాలని ఆయనకు తెలిపారు. పీడీ మాట్లాడుతూ మా పై అధికారులకు మీ సమస్యను వివరించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వేతనదారులతో మాట్లాడుతూ కూలీలు కనీసం 6 గంటల సమయం పని చేసినట్లయితే గరిష్ఠ వేతనం 257 తప్పనిసరిగా వస్తుందని అన్నారు. అందరూ సమానంగా పనులు చేయాలని, సకాలంలో పనులకు వచ్చి సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కూలీలు వారం రోజులు చేయాల్సిన పనికి సంబంధించి కొలతలను సిబ్బంది ఎప్పటికప్పుడు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. సగటు వేతనం జిల్లా వ్యాప్తంగా పెంచడమే ధ్యేయంగా ఉపాధి సిబ్బంది పనులు చేపట్టాలని, లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి గ్రామంలోనూ ఉపాధి హామీ పనులు చేపట్టడం ద్వారా స్థానిక కూలీలకు ఉపాధిని చూపించాలని, పని దినాల కల్పనలో సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలను కచ్చితంగా చేరుకోవాల్సిందే అన్నారు. కూలీలు, స్థానికలతో సమన్వయం పెంపొందించుకుని స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ, మండల స్థాయిలో రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని నేమ్ బోర్డులు ప్రతి పని ప్రదేశం వద్ద కచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. పీడీ వెంట ఈ కార్యక్రమంలో టెక్కలి, సంతబొమ్మాళి ఎంపీడీవో గురువెళ్ళి ఉమాసుందరి, ఏపీఓ జి. హరిప్రసాద్ ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టండి

అడిషనల్ ఎస్పీని కలిసిన ఏఐవైఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా జరుగుతున్న గుట్కా ఖైని, గంజాయి, డ్రగ్స్ కార్యకలా పాలను నివారించాలని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర రావు ని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు లు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో ఎక్కువగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అనంతరం కార్యకలాపాలు జరుగుతున్నాయని వాటిని పోలీసు వ్యవస్థ నివారించాలని వారు కోరారు. అలాగే సోషల్ మీడియా వేదికగా ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ లో అశ్లీలత చిత్రాలను నిలుపుదల చేయాలని వారు కోరారు. జిల్లాలో మెడికల్ మాఫియా తీవ్రంగా పెరిగిందని నాసిరకం మందులతో ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలైతున్నారని వారన్నారు. ఈ విషయాలపై అడిషనల్ ఎస్పీ స్పందించి వీటన్నిటి కోసం ప్రత్యేకమైన టీం వేసి నివారణ చేసే దిశగా చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు.

గిన్నిస్ బుక్ కోసం బాలుడు పరుగు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : బిహార్ రాష్ట్రానికి చెందిన 10వ తరగతి విద్యార్థి హర్షత్‌పండిత్ గిన్నిస్ బుక్ అఫ్‌ది రికార్డు సాధించటం కోసం 2023 జనవరి 4వ తేదీన ఇండియా గేటు వద్ద బయలదేరి కాలినడకన ముంబాయి, చెన్నాయ్, కలకత్తా, భువనేశ్వర్‌ను తిరిగి ఢిల్లి చేరేందుకు 6వేలు కిలోమీటర్లు లక్ష్యంగా చేసుకొని గిన్నస్‌బుక్ లో ఎక్కాలని నడిచిన నేపధ్యంలో 70 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం జర్జంగి సమీపంలో విలేకర్లుకు కలిసి మాట్లాడారు. చిన్నతనంలోనే హర్షిత్ పండిత్ ఏదైన సాధించాలని లక్ష్యంగా చేసుకున్నాడని అందులో భాగంగా ఈ ఆరువేలు కిలోమీటర్లు నడగ ప్రయాణం సాగిస్తున్నాడని తన తండ్రి తెలిపారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన బడ్జెట్ : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-పాతపట్నం : 2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం 2,79,279 కోట్ల రూపాయల వ్యయాన్ని ప్రతిపాదించింది స్థిరమైన ధరలతో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిపరంగా భారతదేశంలో ఒకటవ స్థానంలో ఉంటూ గుర్తించదగిన వృద్ధిరేటు 11.43% నమోదు అయింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నీటి వనరుల అభివృద్ధికి 11098 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు శ్రీకాకుళం జిల్లాలో మెరుగైన నీటిపారుదల సౌకర్యాన్ని అందించే దిశగా నాగావళి మరియు వంశధార నదుల అనుసంధానాన్ని 2023 మార్చి నాటికి మరియు వంశధార ప్రాజెక్టు రెండవ దశలోని స్టేజ్ 2 పనులను 2023 జూన్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం అయింది. గత టీడీపీ ప్రభుత్వంలో బడ్జెట్ ని దుర్వినియోగం చేస్తూ జన్మభూమి కమిటీలు నాయకులు దోచుకోవడం పంచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి లేదు. స్వచ్ఛమైన హెరాదా, సమాన గౌరవం సామాజిక న్యాయానికి ప్రాణం పోసినందున మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్లు వితరణ

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నెమలిపురి అప్పారావు ఆర్థిక సహాయంతో గురువారం రెంటికోట అంగన్వాడీ కేంద్రానికి రెండు సిలింగ్ ఫ్యాన్లు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ తమ్మినాన మాధవరావు, ఎల్.ఎన్.హేమాచలం, తెప్పల కృష్ణమూర్తి, కొండలరావు, రమేష్, అంగన్వాడీ టీచర్స్ సంతోషిని మహరణ, కె.గౌరీశ్వరిలు పాల్గొన్నారు.

ఉపాధి పథకం పనులను ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం రంకు హనుమంతపురం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను, సంతబొమ్మాళి ఎంపీడీవో జి ఉమాసుందరి గురువారం పరిశీలించారు. వేతనదారులు సమయానికి వచ్చి, పనులు నిర్వహించి, వేతనం పెంచుకునేందుకు ప్రయత్నించాలని అన్నారు. ఆమె తో పాటు, ఫిల్డ్ అసిస్టెంట్, వేతనదారులు ఉన్నారు.

రాష్ట్ర తైక్వాండో పోటీల్లో సిక్కోలు పాగా

- జాతీయ పోటీలకు ఆరుగురు ఎంపిక
- మొత్తం 15 పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు
- ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో తృతీయ స్థానం కైవసం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : రాష్ట్ర తైక్వాండో పోటీల్లో సిక్కోలు పాగా వేసింది. విశాఖపట్నం జిల్లా ఎలమంచిలిలోని వైఎస్.ఆర్ ఇండోర్ స్టేడియం వేదికగా 40వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్, 5వ ఏపి క్యాడట్స్ బాలబాలికల తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఆరు బంగారు, మూడు రజిత, మరో ఏడు కాంస్య పతకాలతో కలిపి మొత్తం 15 పతకాలు సాధించి శభాష్ అనిపించారు. అలాగే ఓవరాల్ ఛాంపియన్ షిప్ విభాగంలో సిక్కోలు తృతీయ స్థానంలో నిలవడం విశేషం. జాతీయ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లా నుంచి రికార్డు స్థాయిలో ఆరుగురు క్రీడాకారులు ఎంపిక య్యారు. రాష్ట్ర పోటీల్లో బంగారు పతకాలు సాధించిన డి.త్రివేణి, పి.యషిత, ఎ.ప్రశాంత్ కుమార్, టి.ఢిల్లేశ్వరరావు, జి.హిమచందన్, జి.రిత్విక్ లోకేష్‌లు ఈనెల 28 నుండి 31 వరకు రాజస్థాన్ లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నట్టు తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ కొమర భాస్కర్ వెల్లడించారు. జిల్లా తైక్వాండో క్రీడాకారులు పతకాల పంట పండించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది రాష్ట్ర ఒలింపిక్ అధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెంటాడ సాంబమూర్తి, ముఖ్య సలహాదారులు పి.సుందరరావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎం.వి.రమణ, పోలినాయుడు, చీఫ్ కోచ్ ఎం.మాధురీలత, జిల్లా ఉషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్, క్రీడా సంఘాలు, క్రీడాభిమానులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులకు తగిన శిక్షణఇచ్చి విజేతలుగా నిలిచేందుకు సహకరించిన కొమర భాస్కరరావును అభినందించారు. సబ్ జూనియర్ విభాగంలో డి. త్రివేణి (16 కేజీల విభాగంలో) బంగారు పతకం, పి.యషిత (26 కేజీలు) బంగారం, క్యాడట్ విభాగంలో ఎ.ప్రశాంత్‌కుమార్ (33 కేజీలు) బంగారం, టి.ఢిల్లేశ్వరరావు (37 కేజీలు) బంగారం, జి.హిమచందన్ (45 కేజీలు) బంగారం, జి.రిత్విక్ లోకేష్ (57 కేజీలు)లు బంగారు పతకాలను, వివిధ కేటగిరీల్లో ఆర్.తన్మయి, వి.చాతుర్య, ఎ.దేవిప్రసాద్ రజిత పతకాలు, పి.గగన్, వి.రుషికేశ్, జి. రోహిత్, ఆర్. చతుర్ సాయి ప్రీతం, ఎం.సంజన, ఎం.జోషిక, ఎస్.శ్రీశాన్వి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

శ్రీముఖలింగేశ్వరుడి ఆదాయ లెక్కలపై అనుమానం

విశాలాంధ్ర-జలుమూరు : శ్రీముఖలింగంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరిగి నెల రోజులు కావస్తున్నా ఆలయ ఆదాయ వివరాలను ఈవో, దేవాదాయశాఖ బహిర్గతము చేయలేదని ఆలయ ప్రధానర్చకులు నాయుడు గారి రాజశేఖర్ ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక దర్శన్ టికెట్ ద్వారా వచ్చిన ఆదాయం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 3 హుండీల ఆదాయాన్ని పత్రికా ముఖంగా ప్రకటన చేయలేదని దీనివెనక పెద్ద అవినీతి కుంభకోణం కనిపిస్తుందని, కలెక్టర్ తక్షణమే విచారణ చేపట్టాలన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నేటి యువతకు అమరజీవి పొట్టిశ్రీరాములు ఆదర్శప్రాయులని, అటువంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని యువత అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు జయంయంతి సందర్భంగా కలెక్టర్ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులన్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, కలెక్టరేట్ ఎ.ఓ, డి.ఆర్.ఓ, డి.ఎస్.ఓ, కలెక్టరేట్ కార్యాలయాల సూపరింటిండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి జీవితం ఆదర్శప్రాయం : ఎస్పీ

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: అమరజీవి జీవితం నేటికి ఆదర్శప్రాయం అని ఎస్పీ జిఆర్ రాధిక కొనియాడారు. గురువారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వారి జయంతి సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు గా నిలిచారుని పేర్కొన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు జి శ్రీనివాసరావు,యస్, వాసుదేవ్, సి హెచు జి వి ప్రసాదు రావు,పోలీసు కార్యాలయం ఏ.ఓ. శివరామ రాజు, ఆర్.ఐ., ఉమామహేశ్వర రావు, ప్రదీప్,సీఐలు బి.ప్రసాద్, ఎస్.ఐలు కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ధిక్కార స్వప్నం అమరజీవి : ఎంపీపీ

కోటబొమ్మాళిలో : తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగంచేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకున్న మహా పురుషుడని, ఆయన తెలుగు ప్రజల ధిక్కార స్వప్నం అమరజీవి పొట్టి శ్రీరాములని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వర రావు అన్నారు. గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా స్థానిక మండల ప్రజా ప్రజాపరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందర రాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు సింగుపురం వినోద్, నేతింటి సింహాచలం, హనుమంతు తేజ తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వంతో కలసి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కమిషనరు కె.అప్పల నాయుడు పిలుపునిచ్చారు. గురు వారం పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర్భంగా మునిసిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి జోహరులర్పించారు. దళిత అస్పృశ్యతలపై ఎలుగెత్తి నినదించి దీనజనోద్ధరునిగా ఖ్యాతిగాంచిన మహొన్నత వ్యక్తిని సదా స్మరించుకోవడం నేటి తరానికి అవసరమన్నారు. కార్యక్రమంలో మేనేజర్ బి.లక్ష్మీనారాయణ, టి.పి.ఎస్ హెచ్.వి.సత్య నారాయణ, ఏ.ఈ బి.శృజన, ఐ.సాయిరాం, కె.వి.సుబ్రహ్మణ్యం, ఎ.వి.శ్రీనివాస్, ఎస్.హరీష్, సి.హెచ్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

అరసవల్లిలో : స్థానిక అరసవల్లి రోడ్లో నున్న 'శర్వాణీ విద్యాలయ'లో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని సంస్థ వ్యవస్థాపకులు అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ ఆంధ్రుల

ఆశయసిద్ధియైన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా భావించి 58 రోజులు ఆమరణ నిరహారదీక్ష చేసి చివరకు ఆత్మ సమర్పణ గావించి ఆంధ్రులకు ఆంధ్ర రాష్ట్రాన్ని అందించిన త్యాగధనుడు అమరజీవి పొట్టిశ్రీరాములని అన్నార. అస్పృశ్యతా నివారణ, హరిజనోద్ధరణ, పరిశుభ్రత కార్యక్రమాల ద్వారా సమసమాజ స్థాపనసాధ్యం అని నిరూపించుటకు హరిజనుల ఆలయ ప్రవేశం కొరకు 8 రోజులు నిరహారదీక్ష చేసి హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించిన ఆచరణ శీలుడని, మనకోసం మనమే కాకుండా ఇతరుల కోసం ఏదో ఒక మంచిపని చేయాలని అనునిత్యం పరితపించే పొట్టి శ్రీరాములను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ హెడ్మాస్టెస్ డా. కె. రేఖ, ప్రైమరీ ఇన్చార్జ్ వి. సత్యవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్తు కల నెరవేరిన వేళ!

- శాసనమండలి సభ్యునిగా ఘన విజయం
- ఇచ్ఛాపురం నియోజకవర్గంలో హర్షాతిరేఖాలు

విశాలాంధ్ర-సోంపేట : కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి సుమారు మూడున్నర దశాబ్దాలుగా అనేక ఒడిదుడుకుల నడుమ రాజకీయ ప్రయాణం సాగిస్తూ తన చిరకాల వాంఛ అయిన శాసనసభ్యునిగా గురి తప్పినప్పటికి ఎట్టకేలకు శాసనమండలి సభ్యునిగా ఘన విజయం సాధించి తన వాంఛను నెరవేర్చుకున్న నర్తు రామారావుకు తన సొంత ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్సీగా పోటీ చేసిన రామారావుకు 632 ఓట్లు లభించి భారీ ఆధిక్యంతో గురువారం విజయం సాధించిన విషయం తెల్సిందే. ఆయన రాజకీయ ప్రస్థానంలో తన సొంత లండారిపుట్టుగ గ్రామ పంచాయతీ నుంచి రెండుసార్లు సర్పంచ్‌గా విజయం సాధించగా 2000 సంవత్సరంలో కవిటి మండల ఎంపీపీగా తన సతీమణి నర్తు చామంతి విజయం సాధించడంలో రామారావు పాత్ర ఎనలేనిదిగా చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ గతంలో ఆర్.బెలగాం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా కూడా కొనసాగారు. అటు కాంగ్రెస్ లోను, ఇటు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోను వివిధ పార్టీ బాధ్యతలను నిర్వహించిన సంగతి తెల్సిందే. అంతేకాకుండా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించిన సంగతి విధితమే. ఇదిలాఉండగా గతంలో ఇచ్ఛాపురం నియోజకవర్గానికి వైకాపా సమన్వయకర్తగాను, విశేషమైన బాధ్యతలు నిర్వహించడంలో నర్తు కృషి ఎనలేనిదని చెప్పవచ్చు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీని ఏకతాటికిపైకి తెచ్చేందుకు ఆయన అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికి శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించడంలో మాత్రం విఫలమయ్యారని చెప్పవచ్చు. గతంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పోటీ చేసినప్పటికి ఓటమి చెందడంతో పట్టు వదలని విక్రమార్కుడిలా మళ్లీ వచ్చే ఎన్నికలకు కూడా ఎమ్మెల్యే టిక్కెట్ కోసం సిద్ధమైన రామారావుకు అనూహ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికలు రావడం, శ్రీకాకుళం స్థానిక సంస్థల అభ్యర్థిగా అవకాశం దక్కడం జిల్లాలో వైకాపాకు మెజార్టీ ఓటర్లు ఉండడంతో ఆయన విజయం నల్లేరుపై నడక అని చెప్పక తప్పదు. అయితే ఇండిపెండెంట్‌గా అన్నెపు రామకృష్ణ బరిలో ఉండడంతో ఈ ఎన్నికను రామారావు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రితోపాటు జిల్లాలో గల మంత్రులు, అధికార పార్టీ శాసనసభ్యులు, అధికారపార్టీ నేతలు ప్రతి ఒక్కరు నర్తు విజయానికి శ్రమించడంతో రామారావు విజయం సునాయాసమైంది. ఒకవైపు ఇచ్ఛాపురం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తూ మరోవైపు వ్యవసాయం, వ్యాపారం ద్వారా అన్ని వర్గాలకు చేరువైన రామారావుకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వద్ద మంచి పేరు ఉందని చెప్పవచ్చు. ఈ కారణంగానే గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి జగన్ ఎమ్మెల్సీ అవకాశాన్ని రామారావుకు ఇచ్చినట్లు సర్వత్రా పేర్కొంటున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్య పరిరక్షణ

డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ లక్ష్మీతులసి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని టెక్కలి డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ లక్ష్మీతులసి అన్నారు. గురువారం మెళియాపుట్టి మండలంలో గల పెద్దలక్ష్మీపురం గ్రామంలో గల బిసి వసతి గృహాన్ని సందర్శించారు. సుమారు తొమ్మిది మంది విద్యార్థులకు సాధారణ జ్వరం ఉన్నట్లు గుర్తించినట్టు చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు హేమంతలక్ష్మీ తెలిపారు. అనంతరం వారికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి రక్త పరీక్షల నిర్వహించి సాధారణ జ్వరం కావడంతో సంబంధిత మందులను విద్యార్థులకు అందించి ఆరోగ్యపర మైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పలువురు ఏఎన్ఎంలు, అశాలు, ఇతర వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మే నెలాఖరినాటికి అనుబంధ గుర్తింపు ప్రక్రియను పూర్తిచేయాలి : వీసీ



విశాలాంధ్ర-ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలన్నీ 2022-2023 విద్యాసంవత్సరానికి తమ అనుబంధ గుర్తింపు ప్రక్రియను మే నెలాఖరునాటికి పూర్తిచేయాలని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. గురువారం అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో వర్చువల్ విధానంలో మాట్లాడారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి మార్గదర్శకాల మేరకు పూర్తిచేయాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు పకడ్బందీగా తమ కేంద్రాల్లో నిర్వహించాలని సూచించారు. మూల్యాంకనాన్ని వర్సిటీ నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. డిగ్రీ ఆరో సెమిస్టర్ తరగతులను ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభించాలన్నారు. ఈ సమీక్షలో వర్సిటీ రిజిస్ట్రార్ సీహెచ్ ఏ రాజేంద్రప్రసాద్, పరీక్షల డీన్ డాక్టర్ ఎస్.ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పలాస : మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న బడే రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 1991-92 ఏడాది విద్యార్థులు 85వేల రూపాయలు, బ్రాహ్మణతర్లా హెల్పింగ్ వారియర్స్ సంస్థ 45వేల రూపాయలు మొత్తం 1,35,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం గురువారం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ మొత్తం మృతుని పిల్లలు చరణ్య (10వ తరగతి), మనస్వి (8వ తరగతి)ల పేరు మీద ఎస్‌బిఐ బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగిందని తెలిపారు.

అక్రమంగా వెండిని తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర-ఆముదాలవలస : శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్లో అక్రమంగా వెండి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్.ఎం.వి.బి- హౌరా ఎక్స్ ప్రెస్ నుండి నాలుగు బ్యాగులతో దిగిన వ్యక్తి నుండి 31.8 లక్షల విలువైన వెండి కడ్డీలు, ఆభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాగులతో ఉన్న వ్యక్తితో పాటు స్టేషన్లో మరో ఇద్దరిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వెంటనే జీఎస్టీ అధికారులకు రైల్వే పోలీసులు సమాచారం అందించారు. జీఎస్టీ నిబంధనల ప్రకారం యజమానికి 5,71,956 జరిమాను విధించిన అధికారులు ముగ్గురు వ్యక్తులను రైల్వే పోలీసులు విడుదల చేశారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, నరసన్నపేట

రేఖా నెం.70/2023-బి   తే:15-03-2023ది

టెండర్ నోటీసు

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం, నరసన్నపేట గ్రామ పంచాయితీ నందు దిగువ సుదహరించిన షెడ్యూలు-1 నందు చూపబడిన, పనులను 2022-23 సం. (తే. 01-12-2023ది నుండి తే. 30-11-2024ది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనులు చేయుటకు మరియు షెడ్యూల్-2 నందు చూపబడిన సామగ్రి 2023-24 ఆర్థిక సంవత్సరం కాలము నందు సప్లయి చేయుటకు టెండర్లు నిర్వహించబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు దరావత్తు చెల్లించి తే.22-03-2023ది ఉదయం గం. 11-00 నుండి మధ్యాహ్నం గం. 1-00 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యీ దిగువ సంతకందారునిచే గాని లేదా వారి అనుమతి పొందిన ఇతర ఉద్యోగిచే గాని సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 3-00లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును మరియు షెడ్యూల్ టెండరు దారులు టెండరు షరుతులకు లోబడి పాల్గొనవలెను.

షెడ్యూలు-1 (టెండరు)

వ.నెం.	పని / సామాగ్రి వివరములు	పోస్టుల సంఖ్య	చెల్లించవలసిన టెండరు ధరావత్తు
1)	PWS గ్యాంగ్ మజ్దూర్లు-2	01	రూ. 1000/-
2)	PWS పంప్ హౌస్ వాచ్‌మెన్-4	01	రూ. 1000/-

షెడ్యూలు-2 (టెండరు)

వ.నెం.	పని / సామాగ్రి వివరములు	సప్లయ్ చేయు కాలము	చెల్లించవలసిన టెండరు ధరావత్తు
1)	పారిశుధ్య ట్రాక్టర్ నిర్వహణ సామగ్రి	15 రోజులు	రూ. 500/-
2)	రక్షిత మంచినీటి పథకము నిర్వహణ సామగ్రి	15 రోజులు	రూ. 500/-
3)	పబ్లిక్ టోల్ సెల్ రిపేరు సామగ్రి	15 రోజులు	రూ. 500/-
4)	PH ఆర్టికల్ (బ్లీచింగ్, పొడి సున్నం, పినాయిల్) సామగ్రి	15 రోజులు	రూ. 500/-
5)	వీధి విద్యుత్ సామగ్రి	15 రోజులు	రూ. 500/-

షరతులు : G.O.Ms. No. 57 PR & RD (Esst.III) Department Dated 13-02-2019లో నిబంధనలకు లోబడి గరిష్ఠ వేతనము రూ.10,000/-లకు మించకుండా టెండర్లు దాఖలు చేయవలెను మరియు గత సంవత్సరం / ప్రస్తుత సంవత్సరములో పనిచేయు సిబ్బంది గరిష్ఠ వేతనం కంటే మించి కాంట్రాక్టు వేతనము వున్నట్లయినా సదరు మొత్తమునకు మించకుండా టెండరు దాఖలు చేయవలెను మరియు గ్రామ పంచాయతీలో ఇదివరలో పనిచేసిన అనుభవం కలిగినవారికి మొదటి ప్రాధాన్యత కల్పించవలెను.

బహిరంగ వేలం, టెండర్లు ఎట్టి కారణము చూపి గాని, చూపకుండా గాని, వాయిదా వేయుట గాని, తిరస్కరించుట గాని పూర్తి అధికారము ఈ గ్రామ పంచాయతీకి, అందులకు సంబంధించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు, ఇతర వివరములు, కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవలెను.

//సం.// కొత్తపల్లి సింహాద్రి
కార్యనిర్వహణాధికారి
(పంచాయతి కార్యదర్శి)
గ్రామ పంచాయతి, నరసన్నపేట

ఎమ్మెల్సీగా నర్తు విజయం పట్ల వైసీపీ నాయకుల హర్షం

విశాలాంధ్ర – హిరమండలం: గురువారం మండలవైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల కోటాలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నర్తు రామారావు యాదవ్‌కు అభినందనలు తెలిపి బాణాసంచా కాల్చారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన నర్తు రామారావు కు హృదయపూర్వక అభినందనలు. రాజకీయాల్లో ఎంతో నమ్మకంతో నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే సత్తా, ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తి. శ్రీకాకుళం జిల్లా యాదవులు చట్టసభలలో ప్రవేశించడం ఇదే ప్రథమం అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసి ఎస్ అధ్యక్షులు అంధవరం వెంకట్ సురేష్, సర్పంచ్ దేవుడల సుందరమ్మ, బూర శ్రీనివాస్ యాదవ్, తోనింగి తవుడు యాదవ్, వడ్డి రమేష్ యాదవ్, ఉప సర్పంచ్ వి బాలరాజు, గొర్లె సురేష్,పాయల శంకర్, శైలడ్ రమేష్, నక్క ఆనంద్, పుల్లా రమణ, మీసాల రామారావు తదితరులు ఉన్నారు.

కవిటిలో: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన నర్తు రామారావుకు ఇచ్ఛాపురం నియోజకవర్గ

వైయస్సార్ సిపి సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు పిరియా సాయిరాజ్ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం వెలువడిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థి నర్తు రామారావు 632 ఓట్లతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నర్తు రామారావుకు పిరియా సాయిరాజ్ పుష్పగుచ్ఛం ఇచ్చి అబినందనలను తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ ముఖ్యనాయకులు, పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు, ఆభిమానులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో వైఎస్ఆర్సిపి తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా

పోటీ చేసి ఘన విజయం సాధించిన ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలం కొత్తపుట్టుగ గ్రామానికి చెందిన వైయస్సార్సీపి ఇచ్ఛాపురం నియోజకవర్గం సీనియర్ నాయకులు నర్తు రామారావుకు కవిటి మండల వైఎస్ఆర్సిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్‌ను ఏర్పాటు చేసి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పూడి లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ మండల వైసీపీ నాయకులు సమక్షంలో కేక్ ను కట్ చేసి ఒకరికొకరు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. అలాగే ఇచ్ఛాపురం నియోజకవర్గంకు ఎమ్మెల్సీ పీఠం అందజేసి నందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,జిల్లా నాయకులకు,ఈ ఎన్నికను అత్యంత సమర్థవంతంగా నిర్వహించిన నియోజకవర్గ ఇన్చార్జి పిరియా సాయిరాజ్,జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయమ్మకు కవిటి మండలం వైఎస్ఆర్సిపి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజు సాహు,వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, ఎంపీటీసీ పూడి నీలాచలం, యుగంధర్, వైయస్ రమణ, దుద్ది ధర్మ రావు, పిన్నింటి జయరాం, జన్ని లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

శిష్టకరణ కార్పొరేషన్ అభినందనలు

నరసన్నపేటలో : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ తరపున పోటీ చేసిన నర్తు రామారావు అఖండ మెజార్టీతో విజయం సాధించినందుకు శిష్టకరణ కార్పొరేషన్ అభినందనలు తెలియచేసింది. ఈ సంధర్భంగా గురువారం శిష్టకరణ కార్పొరేషన్ డైరక్టర్, సదాశివుని కృష్ణ మాట్లాడుతూ 632ఓట్లు మెజార్టీ సాధించి, రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అంచనాలను నిజం చేసిన నర్తు రామారావును కలిసి, అభినందనలు తెలిపారు. అలాగే వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ కృషి, ప్రణాళిక అద్భుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘ ప్రతినిధులు, డి.వి.రఘు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో విత్తన గుళికలతో పంట దిగుబడి సాధించవచ్చు

విశాలాంధ్ర -సోంపేట : ప్రకృతి వ్యవసాయంలో విత్తన గుళికలతో పంట దిగుబడి సాధించవచ్చునని, ఈ విత్తన గుళికల వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ బి.సత్యన్నారాయణ (ఎంటి), మండల యాంకర్ ఎస్.కుమారిలు అన్నారు. ఈ మేరకు గురువారం బేసి రామచంద్రాపురం గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిపిఎం, ఈవీసి, ఆర్టీఓ, డీపీఎం ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ

సందర్భంగా మాట్లాడుతూ సామూహిక విత్తన గుళికల తయారుచేయడంతో పంటల దిగుబడి సాధించవచ్చునన్నారు. విత్తన గుళికలుగా మార్చవల్సిన విత్తనాలు అనుములు, కందులు, మినుములు, పెసలు, జొన్న, అలసందలు, సజ్జలు,మొక్కజొన్న, శనగ, గోరుచిక్కుడు, చిక్కుడు, గోంగూర, ఉలవలు, బఠానీలు, బీర, నేతిబీర, సొర, గుమ్మడి, బూడిద గుమ్మడి, పుచ్చ, బెండ, పిల్లి పెసర, కుసుమలు, పొద్దు తిరుగుడు, అవిస, జీలుగ, జనుము, కాకర, వెల్వెట్ బీన్స్, ఫ్రెంచ్ బీన్స్, పలు రకాల విత్తనాలను, విత్తన గుళికలుగా తయారు చేయుటకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వివిఎ ధనలక్ష్మి, ఐసిఆర్‌పి నీలవేణి, లీడ ఫార్మర్స్ సంధ్య, జయశ్రీ, మౌనిక, జగన్, రాజేశ్వరరావు, భాస్కరరావు, బాలాజీ, రామారావు, తిరుపతి, రమా సాహు, అదికారి పలువురు రైతులు వున్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి : ఎస్ఐ ప్రవల్లిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: పర్లాకిమిడి కి చెందిన ఆకుల గణేష్ కొన్ని రోజుల క్రితం డిమత్స్యలేశం సముద్ర తీరంలో జరిగిన ప్రమాదంతో చికిత్స నిమిత్తం శ్రీకాకుళం మెడికవర్ వైద్యశాలలో చేశారు. ఐసీయూలో ఉన్న గణేష్ పరిస్థితి విషమంగా ఉండటం, తండ్రి కిరాణా షాప్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకువస్తూ కొడుకుని చదివిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న రేపటి ప్రయోజనం సంస్థ సభ్యులు ముందుకు వచ్చి గురువారం సేకరించిన రూ.10వేలు గణేష్ కుటుంబ సభ్యులకు వన్‌టౌన్ ఎస్ఐ ప్రవల్లిక చేతులమీదుగా అందించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ కి ఇలా జరగటం చాలా బాధాకరమని, ఆపదలో ఉన్నవారిని ఏదో ఒక రూపంలో ఆదుకోవటం మన రోజువారి దినచర్యలలో భాగస్వాములవ్వాలన్నారు. అలాగే ఎవరికైనా రక్తం అవసరమైనా ఆపదలో ఉన్నవారికి ఆదుకోవాలన్నా, సహాయం కావాలన్న రేపటి ప్రయోజనం సంస్థ ఫోన్ ద్వారా 6026 331 549 నెంబర్ కి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపటి ప్రయోజనం ఫౌండేషన్ చైర్మన్ బాన్న భార్గవ్ (బాలు), వైస్ చైర్మన్ జనార్దన్ రావు, సభ్యులు చరణ్ కుమార్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ హామీపై విశ్వబ్రాహ్మణుల హర్షం

విశాలాంధ్ర-సోంపేట : యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న నారా లోకేష్ తంబళ్లపల్లిలో జరిగిన బిసి వర్గాల సమావేశంలో విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని ఇచ్చిన హామీ పట్ల సోంపేట మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్‌తో పాటు పలువురు విశ్వ బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఎన్‌టిరామారావు విశ్వ బ్రాహ్మణులకు ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పించి గుర్తింపునిచ్చారని అన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో విశ్వబ్రాహ్మణులకు పరికరాలు అందజేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం లోకేష్ హామీ ఎంతో సముచితమైనదని అన్నారు.

హెల్త్ సబ్ సెంటర్ తలుపులు మూత... ప్రాథమిక వైద్యం కరువు

విశాలాంధ్ర-మందస : మండలంలో సిరిపురం పి.హెచ్.సి పరిధిలో ఉన్న చిన్నకోష్ట గిరిజన గ్రామంలో హెల్త్ సబ్‌సెంటరు ఆరోగ్య ఉప కేంద్రం ఏళ్ల తరబడి మూత పడి ఉంది. హెల్త్ సబ్‌సెంటరు కోసం నిర్మించిన కొత్త భవనం కోసం పట్టించుకోక గాలికి వదిలేశారు. దీంతో భవనం గోడలు, కిటికీలు చెదలు పడుతున్నాయి. సబ్‌సెంటరు ప్రాంగణంలో

ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. హెల్త్ సెబ్‌సెంటరు తలుపులు తెరవకపోవడంతో వైద్యం కరువు అయిందని స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్‌సెంటరు పక్కనే గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఉంది. ఈ సబ్‌సెంటరు ద్వారా వీరికి వైద్యం అందని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం నెలకు లక్షల్లో సబ్‌సెంటరు నిర్వహణకు వెచ్చిస్తుంది. కాని ఆచరణ నిర్వీర్యం అయింది.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర-జలుమూరు : రానున్న వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఉపాధి హామీ వేతనదారులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చల్లపేట సచివాలయ మహిళా ఆరోగ్య కార్యకర్త సంతోష్ కుమారి తెలియజేశారు. గురువారం జలుమూరు మండలం చల్లపేట అంగన్వాడి కేంద్రం వద్ద ఉపాధి హామీ వేతనదారులకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు వాడకం ద్రావణం తయారు చేయు విషయాలను విశదీకరించారు. స్థానిక అంగన్వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ప్రతి ఒక్కరూ సేవ కార్యక్రమాలు భాగస్వామ్యంలో కావాలని గురజాడ విద్యా సంస్థల అధినేత జీవి సోమనాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం రూరల్ మండలం గురజాడ కళాశాలలో నారాయణ సేవా సంఘం వారు చుట్టుపక్కల ఆహారం వంచిపెట్టిందుకు ఏడున్నర లక్షలతో వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవ మాధవసేవ అని పెద్దలు ఆనాడే పేర్కొన్నారని ఆ దారిలో నడవాలని ఆలోచనతో ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. వీరఘట్ట మండలం చిట్టి పూడి వలస గ్రామంలో కొనసాగుతున్న ఏప్రిల్ 17 2022లో వృద్ధుల కోసం నారాయణ సేవా సంఘాన్ని ప్రారంభించమని చెప్పారు. మంచినీటి సౌకర్యం 4 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి నాయుడు కుటుంబ సభ్యులు, సత్య సాయి సేవ సంస్థల జిల్లా అధ్యక్షులు వై.లింగరాజు,రిమ్స్ అన్నదాన పథక జిల్లా అధ్యక్షులు జి.రమణ బాబు,సేవాదళ్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్. రామచంద్ర రావు, కార్యదర్శి పాల్గొన రావు,డాక్టర్ సీతం నాయుడు,శ్రీనివాసులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను సిరిపురం పరామర్శ

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం శిష్టు జగన్నాథపురం గ్రామానికి చెందిన నందపు సుదర్శన్ తండ్రి కీ॥శే॥ నందపు సీతయ్య ఇటీవల కాలంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే హిరమండలం మండలం ధనుపురం గ్రామానికి చెందిన బైటీరు శ్రీను మాతృ మూర్తి కీ,, శే. బైటీరు దమయంతి ఇటీవల ఆనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ మహిళా పారిశ్రామికవేత్త అవార్డ్ అందుకున్న సవర తులసి

విశాలాంధ్ర -హిరమండలం : కోవే ఇండియా వారు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అవార్డ్ ల ఎంపికలో హిరమండలం మండలం శాస్త్రులపేట గ్రామానికి చెందిన సవర తులసి అనే మహిళా గురువారం ఎంపిక అయ్యారు. ఈమె చిన్నయ్య ఆదివాసి వికాస్ సంఘం అధ్వర్యంలో నాబార్డ్ ద్వారా ఏర్పాటు చేయబడిన సువర్ణముఖి రైతు ఉత్పత్తిదారుల



కంపెనీలో సీఈఓగా పనిచేస్తున్నారు. ఎఫ్‌పిఓ ద్వారా జ్యూట్ ఉత్పత్తులు, పసుపు మరియు చీపుర్లు ఏర్పాటు చేసి రైతులకు వాల్యూ ఎడిషన్ ద్వారా అధిక ఆదాయం సమకూర్చే విధంగా కృషి చేస్తున్నారు.రైతులు దళారీలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వారు పండించిన పంటలకు నేరుగా అమ్ముకునే వ్యవస్థ ఏర్పాటు చేయడం, మహిళా రైతులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం వంటి పనుల వలన కౌవ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ విమెన్ ఎంటర్ప్రెన్యూర్ ఇండియా అవార్డ్‌కు ఎంపిక కావటం జరిగింది. ఈ అవార్డ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ రెడ్డి, డాక్టర్ సృజన ఐఏఎస్ మేనేజింగ్ డైరెక్టర్ ఏపీఐఐసీ, ఎల్ శ్రీధర్ రెడ్డి సీఈఓ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, నిర్భయ విమెన్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి గీతా శ్రీకాంత్, వరప్రసాద రెడ్డి టూరిజం చైర్మన్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. తులసి మాట్లాడుతూ అవార్డ్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అదే సమయంలో అవార్డ్ బాధ్యత పెరిగిందని తెలిపారు. సిఏవిఎస్ డైరెక్టర్ పడాల. లిశా, మాన్యదీపిక సీఈఓ కైలాష్ సాహు, నరేంద్ర రాంబాబు, ఉమా మహేశ్వరరావు అవార్డ్ గ్రహీతకు అభినందనలు తెలిపారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర – శ్రీకాకుళం : అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన త్యాగాలు మరువలేనివని యువ పారిశ్రామికవేత్త అంధవరపు ప్రసాద్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గాంధీ మందిరంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ పిలుపునందుకొని స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించడంతో పాటు ఆంధ్రుల కోసం 56 రోజులు నిరాహారదీక్ష చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. విగ్రహ దాతలు మండవిల్లి మల్లికార్జునరావు, మండవిల్లి ఎస్.ఎస్.గుప్త మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాటం చారిత్రాత్మకమని, అటువంటి మహనీయుడి పేరిట గాంధీ మందిరంలో విగ్రహం ఏర్పాటు చేసుకొనే అవకాశం తమ కుటుంబానికి దక్కడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. జామి భీమశంకర్ మాట్లాడుతూ తెలుగువారందరి కోసం పోరాడిన అమరజీవిగా ఖ్యాతిని పొందారన్నారు. గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో సురంగి మోహన్రావు, జామి భీమశంకర్, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, నటుకుల మోహన్, బరాటం లక్ష్మణరావు, కొంక్యాన వేణుగోపాల్, నక్క శంకరరావు, బాడాన దేవభూషణం, పొన్నాడ రవి, కొంక్యాన మురళీధర్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు వి.ఎస్.ఎల్. నరసింహం, పూసర్ల నగేష్, కాపుగంటి సంతోష్, తమ్మన వరహా నరసింహమూర్తి తదితరులున్నారు.

శ్రీకాకుళం రూరల్ : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే తెలుగు రాష్ట్రమని, శ్రీరాములు త్యాగం ఎంతో గొప్పదని టీడీపీ నియోజకవర్గ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. పొట్టి శ్రీరాములు 123 జయంతి సందర్భంగా గురువారం పొట్టిశ్రీరాములు జంక్షన్‌లో ఆయన విగ్రహానికి పూల వేసి శంకర్ నివాళులర్పించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. పొట్టి శ్రీరాములు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను ధారపోశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కోసం 56 రోజుల నిరాహారదీక్ష చేసి తన తుది శ్వాసను విడిచారని తెలిపారు. ఆంధ్రులకు ప్రాంత భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడ య్యాడని వివరించారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు శ్రీరాములు అని చెప్పారు. 1941 నుంచి 1942 మధ్యలో తాను స్వయంగా కూడా స్వతంత్ర సత్యాగ్రహాలలో పాల్గొన్నారని అన్నారు. అలాగే క్విట్ ఇండియా ఉద్యమ లో కూడా పాల్గొన్నారని, దాని ఫలితంగా 3 సార్లు అరెస్ట్ అయ్యారని వివరించారు. మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, మాజీ కౌన్సిలర్ పాడ్రంకి శంకర్, టీఎన్ ఎస్ ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లా నాగేంద్ర యాదవ్, జిల్లా కళ్యాణరామ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్, టౌన్ ఎన్‌టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ బుర్రి మధు , భాషా షరీఫ్, పేట పద్మా, నిజామ్, రఫీ, లుకాలపు నాగరాజు, వార్డ్ మెంబర్ వోనుము అసిరినాయుడు, చీపురు రమణ, పట్టనాన మహేష్, వెలమల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేటలో : లక్ష్మినరసుపేట కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయం నందు లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్ పర్సన్, దివ్యాంగ ఉద్యోగ సంఘ నాయుకుడు,మానవతా సర్వీస్ ఆర్గనైజేషన్ మెంబర్ లయన్ డా॥ ఎం.కె మిశ్రో ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ సాధకుడు అమర జీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి (1901–మార్చి 16వతేది) ని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అమరజీవి జీవిత విశేషాలను డా॥ మిశ్రో వివరించారు. ఈసందర్భంగా డా॥ మిశ్రో కస్తూర్భ విద్యాలయం నందు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, అట్టలు, మొదలుగునవి ఇచ్చారు. విద్యార్థినులు ఎటువంటి మానసికంగా బత్తిడిలకు గురికాకుండా పరీక్షలను రాయాలని డా॥మిశ్రో మనో ధైర్యంను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కస్తూర్భ విద్యాలయం ఎస్.ఓ జి.అమ్మన్న,చైర్మన్ కె.సింహాచలం,టీచర్లు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి తాసిల్దార్ ఆర్ అప్పలరాజు పూలమనేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ అప్పలరాజు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయం,త్యాగం వృథాకావన్నారు. శ్రీరాములు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి బలివాడ ఈశ్వరరావు, సీనియర్ సహాయకులు రమణమూర్తి, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : ఈ మండలం సంతబొమ్మాళి నౌపడ శాఖ గ్రంథాలయాల్లో, అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాలకు సంతబొమ్మాళి గ్రంథాల అధికారి, కే.కృష్ణారావు, నౌపడ గ్రంథాలయాధికారి బి. రూపావతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రంథాలయాల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి ఎంపీ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు నరసింహమూర్తి, ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహనతో విధుల నిర్వహణ ద్వారా సహకార సంఘాలు అభివృద్ధి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : సంపూర్ణ అవగాహనతో విధులు నిర్వహించడం ద్వారా సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ప్రిన్సిపల్ జి. శ్రీనివాసరావు లేబర్స్ కాంట్రాక్ట్ సహకార సంఘాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు

సూచించారు. స్థానిక ఎన్జీఓ హోంలో నేషనల్ సెంటర్ ఫర్ కో ఆపరేటివ్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో, రామదాసు సహకార శిక్షణా కేంద్రంతో సంయుక్తంగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా రెండవరోజు శిక్షణలో ఆయన మాట్లాడారు. సహకార సంఘాల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అందులో భాగంగానే సహకార సంఘాల పాలకవర్గ సభ్యుల నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసేందుకు గాను శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సహకాల సంఘాల నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను తెలియజేశారు. తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని పాతబస్టాండు వద్దగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెండవరోజు కార్యక్రమంలో రామదాసు సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, డిసిసిబి పాలకమండలి సభ్యుడు బొడ్డేపల్లి నారాయణరావు, డివిజినల్ సహకార అధికారి కె. దామోదర్, సబ్ డివిజినల్ సహకార అధికారి ఎస్. భూషణరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పూజారి జానకీరాం, ఎం. శ్రీనివాసరావు, ఎఫ్.పద్మ, ఎం.జయ, జి. అరుణకుమారి, జి.వి. రమణమూర్తి, సహకార శాఖ సిబ్బంది, జిల్లాలోని వివిధ లేబర్స్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'మాస సంక్రమణ'లకు భక్తులు హాజరుకావాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలోని శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ప్రతీ నెలా నిర్వహించే మాస సంక్రమణలకు భక్తులు విరివిగా హాజరుకావాలని ఆలయ అర్చకులు, జోస్యుల సుబ్రహ్మణ్యశర్మ, అనంతరామశర్మ కోరారు. గురువారం వారు విలేకరులతో మాట్లా డుతూ స్వామి వారికి ప్రతీ సంవత్సరం చైత్ర మాసం నుండి ఫాల్గుణ మాసం వరకూ, మేష సంక్రమణం నుండి మీన సంక్రమణం ప్రత్యేకంగా నిర్వహించ టం జరగుతుందని తెలిపారు. ఈ

సందర్భంగా ఉదయం 4గంటల నుండి స్వామివారికి క్షీరాభిషేకం, అనంతరం కార్యక్రమానికి హాజరైన కుటుంబసభ్యుల గోత్రనామాలతో త్రిచ, మహాసౌర పూర్వక సూర్య నమస్కారాలు, సేవా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ప్రతీ నెలా నిర్వహించే ఈ మాస సంక్రమణ లకు భక్తులు హాజరై, సూర్య యంత్ర తీర్థ, ప్రసాదం స్వీకరించాలని అర్చకులు, జోస్యుల సుబ్రహ్మణ్య శర్మ, అనంతరామశర్మ కోరారు. ఈ కార్యక్రమలో జోస్యుల కృష్ణశర్మ, బంకుపల్లి జనార్థనశర్మ పాల్గొన్నారు.

కంచిలిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కంచిలి : మండల కేంద్రం కంచిలిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ గురవయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. కంచిలి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణ పనులు జరుగుతున్నందున కంచిలి పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. రూరల్ ప్రాంతంలో యధావిధిగా సరఫరా ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా...?

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: బత్తిలి నుండి శ్రీకాకుళం వెళ్లే మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. అయితే ఆర్.టి.సి బస్సు సర్వీస్‌లు మాత్రం చాల తక్కువ, అవికూడా సమయానికి రావు. ఇక విషయానికి వస్తే, ఉదయం సరుబుజ్జిలి నుండి ప్రత్యేక బస్సు సర్వీస్ లేకపోవటం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం ఎనిమిది గంటల నుండి తొమ్మిది గంటల మధ్యలో విద్యార్థుల ప్రయాణం వారి ప్రాణానికి ప్రమాదంగా మారిందని తల్లితండ్రులు వాపోతున్నారు. కరోనా ముందు నిత్యం యరాగం బస్సు ప్రతి గంటకు ఉండేదని, కొంత రద్దీ తగ్గేదని, ఇప్పుడు అది కేవలం రెండు ట్రిప్పులు మాత్రమే వెయ్యటం వలన మరియు అది ఎప్పుడు వస్తుందో తెలియక, ఒక్కోరోజు పూర్తిగా బస్సు రాకపోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు

తెలిపారు. ఆర్.టి.సి అధికారులు స్పందించి విద్యార్థులకోసం సరుబుజ్జిలి నుండి శ్రీకాకుళానికి ప్రత్యేక బస్సు నడపాలని కోరుతున్నారు.

అలంకరణ చేపల పెంపకంతో జీవనోపాధి

జిల్లా మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : అలంకరణ చేపలు పెంపకంతో మత్స్యకారులు కు జీవనోపాధి కలుగుతుందని, జిల్లా మత్స్యశాఖ జెడి పి.శ్రీనివాసరావు అన్నారు. మత్స్యకారుల జీవనోపాధిని పెంపొందించేందుకు, గురువారం వడితాంధ్రలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వడ్డితాంధ్ర ఆర్.బి.కేలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తన జీవనోపాధిని పెంపొందించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో టెక్కలి మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ధర్మరాజు పాత్రో, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జనప్రియ, కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ ఉమాపతి, వడ్డీతాంధ్ర ఎంపీటీసీ ఆనంతు హన్నురావు, ఫిషరీస్ అసిస్టెంట్ నరేష్, దామోదర నవీన్ కుమార్, సచివాలయ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.